# శేనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగు దినపత్రిక | సంపుటి :02 | సంచిక : 113 | ఆదివారం 06 ఏప్రిల్ 2025 | పేజీలు: 08 | వెల రూ.5

PUBLISHED FROM : KARIMNAGAR : CIRCULATED TO : ADILABAD, WARANGAL, NIZAMABAD, WARANGAL,HYDERABAD,KHAMAM, NALGONDA, MAHBUBNAGAR,MEDAK, RANGAREDDY







## బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళి



**హైదరాబాద్,ఏప్రిల్ 5 :**

మాజీ ఉప ప్రధాన మంత్రి డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని సిఎం రేవంత్ తదితరులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. బషీర్ బాగ్ లోని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీలు వి .హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు కూడా నివాళి అర్పించారు.

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం



**న్యూఢల్లీ, ఏప్రిల్5:**

శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆనాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును

మిగతా 2వ పేజీలో..



### మైనార్టీలపై గాంధీలది కపట ప్రేమ

**వక్ఫ్ చట్టం సందర్భంగా నోరుమెదపని రాహుల్**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు**

3

# హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక

## సీఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ

### విపక్ష నేత కెసిఆర్ గైర్హాజరు



**హైదరాబాద్,ఏప్రిల్ 5:**

హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి డుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్‌ఆర్‌సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండిరగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడిరటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు పలువురు సభ్యులు

మిగతా 2వ పేజీలో..



# చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

### బీఆర్ఎస్‌కు ఉన్న కమిట్‌మెంట్ మరే పార్టీకి లేదు

### ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగానిలిపాం

### రజతోత్సవ సభపై నేతలతో కేసీఆర్ చర్చలు

**గజ్వేల్,ఏప్రిల్5 :**

తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాథంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పంథాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిరదని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి

మిగతా 2వ పేజీలో..

### వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఆప్ ఎమ్మెల్యే పిటిషన్

3



### అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటెయ్యండి

3




### వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

3

## కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ విద్యాలయం



**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం**

**మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ గా అప్ గ్రేడ్**

**అభివృద్ధి దిశగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

**ఫలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి**

**జాతీయస్థాయిలో భద్రాద్రి కొత్తగూడెనికి ఖ్యాతి**

**సీఎం రేవంత్ కు తుమ్మల ధన్యవాదాలు**

2

## రాములోరి పెళ్లికి సర్వం సిద్ధం



- **నేడు భద్రాచలంలో సీతారాముల కల్యాణోత్సవం**
- **లక్షలాదిగా తరలిరానున్న భక్తులు**
- **ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

**భద్రాచలం,ఏప్రిల్5:**

ఈ నెల 6న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం అయ్యింది. ఇక్కడ ఆదివారం జరిగే కళ్యాణోత్సవానికి ప్రముఖులు హాజరువుతన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం రాముల వారి ఆలయంలో వసంత పక్ష ప్రయుక్త శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం గరుడ ధ్వజ పట లేఖనం కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గరుడ ధ్వజ పటావిష్కరణ చేసారు. అనంతరం గరుడ ధ్వజాధివాసం కార్యక్రమాలు నిర్వహించారు. అత్యంత పవిత్రమైన వస్త్రంపై ధ్వజపటాన్ని లిఖిస్తారు. దానికి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ తాయారు అమ్మ కోవెలలో పూజలు చేసారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా రక్షగా ఉండాలని కోరుతూ గరుత్మంతుని పటాన్ని

మిగతా 2వ పేజీలో..



## కరీంనగర్‌లో టీటీడీ ఆలయ పనులు ప్రారంభించండి

- **టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడుకు బండిసంజయ్ లేఖ**

**కరీంనగర్, ఏప్రిల్5 :**

కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణం కోసం ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని, యుద్ధప్రాతిపదికను పనులు చేయించాలంటూ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్రమంత్రి బండిసంజయ్ లేఖ రాశారు. దేశవ్యాప్తంగా ధర్మ ప్రచారంతో పాటు హిందూ దేవాలయాల నిర్మాణ అభివృద్ధి టీటీడీ చేస్తున్న కృషి భేష్ అని మెచ్చుకున్నారు. ధూపదీప నైవేద్యాలకు

మిగతా 2వ పేజీలో..

## తుదిదశకు మావోయిస్టుల ఏరివేత



- **2026 మార్చి నాటికి పూర్తి చేస్తాం: అమిత్ షా**

**రాయ్‌పూర్,ఏప్రిల్5:**

2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో

మిగతా 2వ పేజీలో..

### లొంగిపొండి ప్రశాంతమైన జీవితాన్ని గడపండి



**హింస వద్దు అభివృద్ధికి సహకారం అందిద్దాం**

**మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి**

**86 మంది మావోయిస్టు లొంగుబాటు**

2

### శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు

- **నేడు బాలరాముడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు**
- **నాలుగు నిమిషాలపాటు బాల రాముడికి సూర్య తిలకం**

2